క్లుప్తంగా

నేడు విద్యాశాఖ మంత్రి రాక

నకిరేకల్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్ మినీ స్టేడియంలో రెండు రోజులుగా జరుగుతున్న ప్రభుత్వ పాఠశాలల నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం ముగియనున్నాయి. పోటీల ముగింపు సందర్భంగా బహుమతుల ప్రదానోత్సవానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరుకానున్నారు. మధ్యాహ్నం నకిరేకల్ మండలంలోని నోములలో మన ఊరు–మన బడి పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అక్కడి నుంచి 3 గంటలకు మినీ స్టేడియంకు చేరుకుని కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తారు.

కుట్టు మిషన్ శిక్షణ

చిట్యాల : హంస ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మి ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి జంపాల వినయ్‌వర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9542982681 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

వేతనాలు చెల్లించాలి

రామగిరి(నల్లగొండ) : ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలను వెంటనే చెల్లించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గణపురం భీమయ్య మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జనవరి 10వ తేదీ దాటినా నేటివరకు జీతాలు అందించకుండా ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న మూడు డీఏ బకాయిలు చెల్లించాలని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ ఏరియర్స్ చెల్లించాలన్నారు.

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు 13 వరకు గడువు

మర్రిగూడ : ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు ఈ నెల 13 వరకు ప్రభుత్వం గడువు పెంచిందని మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.భిక్షమయ్య మంగళవారం తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ డి.సుందరయ్య సెల్ నంబర్ 94402927542ను సంప్రదించాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే రాక

మునుగోడు : మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రానున్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కిష్టాపురం, ఇప్పర్తి, పలివెల, రావిగూడెం, ఊకొండి, సింగారం గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

కేతేపల్లి : ఈ నెల 13,14 తేదీల్లో రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో నిర్వహించనున్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) ఐదో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్‌లను సంఘం నాయకులు మంగళవారం కేతేపల్లిలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.నర్సింహమూర్తి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బచ్చుపల్లి మధు, రాపోలు రఘు, ప్రతినిధులు పి.రేణుక, పైళ్ల శ్రీధర్, వీర్లపాటి శ్రీనివాస్, సీహెచ్.వీరభద్రయ్య, మిర్యాల చంద్రశేఖర్, జి.శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలుచేయాలి


మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ టౌన్ : జీవనోపాధి కోసం వివిధ రాష్ట్రాల నుంచి వలస వస్తున్న కార్మికులకు కనీస వేతనం అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో రైస్ మిల్లు కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిల్లుల యాజమాన్యాలు వలస కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా తక్కువ కూలీతో వెట్టి చాకిరీ చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్, లేబర్ శాఖ అధికారులు స్పందించి రైస్ మిల్లుల యాజమాన్యాలపై చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సూరజ్ పటేల్, సందీప్‌కుమార్, గణేశ్, రామ్, దిలీప్, అభిమన్యు, రణదీప్, పూలన్‌సింగ్, రామ్మూర్తి, సలీమ్, సైదులు, సత్తయ్య, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు

శాలిగౌరారం : మండల కేంద్రంలోని శివాలయంలో శివమాలధారులు మంగళవారం ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నీటి సౌకర్యాన్ని కల్పించిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కు మాలాధారులు, ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

‘పంచాయతీ’ ఏర్పాటు కలేనా !

- ఉప ఎన్నిక సమయంలో హామీ ఇచ్చిన మంత్రి హరీశ్‌రావు
- అభివృద్ధికి ఆమడదూరంలో తూర్పుతండా
- గ్రామంలో సీసీ రోడ్లు కరువు
- నిరుపయోగంగా నీటి ట్యాంకులు


జంట తండాల మధ్య ఉన్న బాట


నిరుపయోగంగా ఉన్న నీటి ట్యాంకు

మర్రిగూడ : ఆ తండా ప్రజలంతా ఒకే దగ్గర నివసిస్తున్నారు. రెవెన్యూపరంగా తండాలో సగం తండా మర్రిగూడకు మరో సగం తండాను కొండూరు గ్రామపంచాయతీకి కేటాయించారు. ఈ రెండు తండాలను వేరుచేస్తూ లక్ష్మణరేఖ మాదిరిగా దారి ఉంది. ఈ రెండు తండాలు కలిసి ఉండడంతో తూర్పు తండాకు జంట తండాలు అని పేరు వచ్చింది. ఈ తండాలో 95 కుటుంబాలు, 260 మంది ఓటర్లు, దాదాపు 350కిపైగా జనాభా ఉన్నారు.

సగం దూరం వరకే బీటీ రోడ్డు..

మండల కేంద్రం నుంచి ఈ జంట తండాలకు చేరుకోవాలంటే రెండు దారులు ఉన్నాయి. ఒక దారి 3కి.మీ దూరం, మరో దారి 3.5 కి.మీ దూరం ఉంటుంది. ఏ దారిలో వెళ్లినా సగం దూరం వరకు రోడ్డు వేశారు. మరో సగం దూరం గుంతలమయంగా రోడ్డు ఉండడంతో తండావాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ తండాలోని ప్రజలు వాడుకోవడానికి బోరు నీరు లేకపోవడంతో కృష్ణా జలాల మీదనే ఆధారపడుతున్నారు. కృష్ణాజలాల సరఫరా నిలిచినరోజు స్థానిక వ్యవసాయ పొలాల వద్ద ఫ్లోరైడ్ నీరే వారికి దిక్కు. నీటి నిల్వ కోసం నిర్మించిన రెండు ట్యాంకులు నిరుపయోగంగా ఉంటున్నాయని, సీసీ రోడ్లు కూడా నిర్మించలేదని తండావాసులు వాపోతున్నారు.

హామీతో చిగురించిన ఆశలు..

ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా మర్రిగూడకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు.. టీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తే తండాను గ్రామపంచాయతీగా ఏర్పాటుచేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాన రోడ్డు, సీసీ రోడ్లను పూర్తిచేసి తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. హరీశ్‌రావు ఇచ్చిన హామీలతోపాటు అర్హత కలిగిన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించాలని తండావాసులు కోరుతున్నారు.

గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి



రెండు గ్రామపంచాయతీల్లో తూర్పుతండా ఉండడం వల్ల అభివృద్ధికి నోచుకోలేదు. మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన హామీ మేరకు తండాను గ్రామపంచాయతీ చేస్తే అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నాం. ఆస్పత్రి ప్రారంభానికి వచ్చిన మంత్రి.. తండా ప్రస్తావన తీసుకురాకపోవడం బాధాకరం

– పాత్లవత్ రాజేందర్‌నాయక్, తూర్పుతండా

మంత్రిపై నమ్మకం ఉంది



మంత్రి హరీశ్‌రావుపై మాకు పూర్తిగా నమ్మకం ఉంది. మాటిస్తే ఖచ్చితంగా అమలుచేస్తారని విశ్వసిస్తున్నాం. తండాను గ్రామపంచాయతీగా చేస్తే అభివృద్ధి మొదలైనట్లే. గ్రామపంచాయతీగా చేస్తే మా తండావాసులమంతా మంత్రికి ఎల్లవేళలా రుణపడి ఉంటాం.

– అంబోతు భీమ్‌జీ, తూర్పుతండా

మంత్రి దృష్టికి తీసుకెళ్తాం



మర్రిగూడ పరిధిలోకి వచ్చే తూర్పుతండాలో రెండు సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండగా ఒకటి పూర్తి చేశాం. మరొక సీసీ రోడ్డును కూడా పూర్తి చేస్తాం. తండాలో వీధిలైట్లను కూడా ఏర్పాటు చేశాం. గ్రామ పంచాయతీ హామీని మంత్రి దృష్టికి తీసుకెళ్తాం. రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

– నల్ల యాదయ్య, సర్పంచ్

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది


కట్టంగూర్ : క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్ : క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని అయిటిపాముల గ్రామంలో చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కుర్రె ప్రశాంత్ అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.15వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములుయాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, సర్పంచ్ వడ్డె సైదిరెడ్డి, చెవుగోని నాగరాజు, ఎంపీటీసీ నల్లమాద వీరమ్మసైదులు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, గోలి శివ తదితరులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల : తెలంగాణ ముదిరాజ్ మహాసభ చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న మత్స్యకార సొసైటీ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పరబోయిన స్వామి ముదిరాజ్, జిల్లా కార్యదర్శి నూతి వెంకటేశం, మండల అధ్యక్షుడు బుంగపట్ల తిమ్మయ్య, కార్యదర్శి గుడిసె యాదగిరి, నాయకులు కోగూరి సత్యం, బుట్టి వెంకటేశం పాల్గొన్నారు.

శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి


సర్టిఫికెట్లు అందజేస్తున్న వినయ్‌కుమార్

నకిరేకల్ : నాబార్డు ఆధ్వర్యంలో అందించే శిక్షణ కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు జిల్లా మేనేజర్ వినయ్‌కుమార్ అన్నారు. నాబార్డు సహకారంతో ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నకిరేకల్ మార్కెట్‌లో వారం రోజులుగా నిర్వహించిన మగ్గం శిక్షణ మంగళవారం ముగిసింది. శిక్షణలో పాల్గొన్నవారికి ఆయన సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారి మల్లేష్, సంస్థ అధ్యక్షుడు వాడపల్లి రమేష్, సంస్థ నిర్వాహకులు యానాల వెంకట్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం


చండూరు : అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చొప్పరివారిగూడెం, గుండ్రపల్లి, చామలపల్లి, గుండ్రపల్లి, తుమ్మలపల్లి, చామలపల్లిలో గ్రామాల్లో సీసీ రోడ్ల పనులను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్పంచులు చొప్పరి అనురాధ వెంకన్న, తీగల సుభాష్, ముడిగ ఎర్రన్న, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీపీ పల్లె కళ్యాణిరవికుమార్, వైస్ ఎంపీపీ నర్సిరెడ్డి, ఎంపీడీఓ యాకూబ్ నాయక్, ఎస్‌ఎఫ్‌సీఎస్ చైర్మన్ కోడి సుష్మవెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం మాధవివెంకటరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, మండల యువజన అధ్యక్షుడు ఉజ్జిని అనిల్, పట్టణ అధ్యక్షుడు బూతరాజు దశరథ, కాసాల వెంకటరెడ్డి, పెండ్యాల గీత, కురుపాటి లింగస్వామి వేనేపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే తన ధ్యేయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. మండలంలోని గానుగుపల్లి, మహ్మదాపురం, గట్లమల్లేపల్లి, తుమ్మలపల్లి, రెవళ్లి, ఫకీర్‌పూర్, మేళ్ళవాయి, కేతపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మేళ్ళవాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, వేనెపల్లి వెంకటేశ్వర్‌రావు, ఇట్టెం వెంకట్‌రెడ్డి, శీల జగన్‌మోహన్‌రెడ్డి, పానగంటి వెంకన్నగౌడ్, యాదయ్య, సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను విజయవంతం చేయాలి


నార్కట్‌పల్లి : మాట్లాడుతున్న ఎంపీపీ నరేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న నల్లగొండ ఎంపీపీ సుమన్

మునుగోడు : కంటి చూపు సమస్య ఉన్న ప్రతిఒక్కరి కోసం ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు క్యాంపుల్లో పరీక్షలు చేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కర్నాటి స్వామి కోరారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలతోపాటు పంచాయతీ కార్యదర్శులకు కంటి వెలుగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపు మందగించిన ప్రతిఒక్కరికి పరీక్షలు చేయించి అవసరమైనవారికి శస్త్ర చికిత్సతోపాటు మందులను ఉచితంగా అందించేలా సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జానయ్య, తహసీల్దార్ కృష్ణారెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వైద్యాధికారులు కృషి చేయాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీఓ, సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, డాక్టర్లు శ్రీనివాస్, సారా సుల్తానా, సీహెచ్ఓ శ్రీరాములు, అండాలు, విమల తదితరులు ఉన్నారు.

నల్లగొండ రూరల్ : కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నల్లగొండ ఎంపీపీ సుమన్ తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో మూడు వైద్య బృందాలు రోజుకు 300 మందికి కంటి పరీక్షలు చేసేవిధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్లు నీరజ, లక్ష్మిప్రసాద్, ఉప్పునూతల వెంకన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


నాంపల్లి : మాట్లాడుతున్న ఎంపీపీ శ్వేత

నాంపల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి కోరారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై సర్పంచ్‌లకు, అధికారులకు ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ శేషుకుమార్, మండల వైద్యాధికారి ఇస్రాత్, సర్పంచ్‌లు మునగాల సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బెక్కం రమేష్, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

రామగిరి(నల్లగొండ) : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) క్యాలెండర్‌ను మంగళవారం నల్లగొండ జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఐఏఎల్ రాష్ట్ర నాయకుడు మల్లేపల్లి ఆదిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు, కోర్టు ఉద్యోగులకు, న్యాయ గుమస్తాలకు ఈ క్యాలెండర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ నాయకులు నిమ్మల భీమార్జున్‌రెడ్డి, మిర్యాల రాజేంద్రకుమార్, న్యాయవాదులు నేతి రఘుపతి, జి.వెంకటేశ్వర్లు, పి.కృష్ణమూర్తి, పి.ఏసురత్నం, సంగం యాదయ్య, ఏమిరెడ్డి రవీందర్‌రెడ్డి, మిర్యాల లెనిన్‌బాబు, ఎండీ.ఫిరోజ్, వెంకట్‌రెడ్డి, పి.బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

జనసేన క్యాలెండర్..

మర్రిగూడ : జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ కోఆర్డినేటర్ గోకుల రవీందర్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. కొలుగూరి ప్రవీణ్‌కుమార్, నవీన్, వెంకటేష్, అబ్బాస్, శ్రీధర్, హరిదీప్‌రెడ్డి, విజయ్, పాషా, గణేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గోకుల రవీందర్‌రెడ్డి ఆవిష్కరిచారు. కురుపాటి శ్రీను, మహేష్, గణేశ్, సైదులు, మల్లేష్, రాములు, నవీన్, సంజీవ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని శివాజీనగర్‌లో లయన్స్ సెంటినీయల్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 72 మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మారిడి చంద్రశేఖర్, ప్రతినిధులు వంటెపాక సోమేష్, కందాల వెంకట్‌రెడ్డి, కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, యానాల రాంరెడ్డి, యొన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ టూటౌన్ : అనారోగ్యానికి గురై చికిత్స పొందిన నల్లగొండ పట్టణంలోని వీడియో జర్నలిస్ట్ నగేష్‌కు మంగళవారం బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజుయాదవ్ రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

12న చిట్యాలలో 2కే రన్

చిట్యాల : జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన చిట్యాల పట్టణంలో 2 కే రన్ నిర్వహించనున్నట్లు ఎస్‌ఐ నకిరేకంటి ధర్మా మంగళవారం తెలిపారు. పోలీసులతోపాటు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, యువతీయువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

శాలిగౌరారం : మహిళలు నిత్యం పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్యం బారినపడకుండా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామం అంగన్‌వాడీ కేంద్రం–1లో మంగళవారం ‘బేటీ బచావో–బేటీ పడావో’ కార్యక్రమంలో భాగంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు విద్య, పౌష్టికాహారం, శారీరక సమస్యలు, ఆరోగ్య జాగ్రత్తలు, బాల్య వివాహాలు, లింగ వివక్ష అంశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, రేణుక, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నిరసన దీక్ష

నకిరేకల్ : పోలీస్ నియామకాల్లో అవకతవకలను సరిచేయాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన దీక్ష చేపట్టారు. పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని నినాదాలుచ చేశారు. సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, పరమేష్ దీక్షా శిబిరానికి చేసుకుని దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో పన్నాల రాఘవరెడ్డి, యాసా కరుణాకర్‌రెడ్డి, కొత్తపల్లి సైదులు, నకిరేకంటి శ్రీను, మధు, ఇరిగి శంకర్, శివ, సంపత్, కిరణ్, ఆవుత వేణు, రాంప్రసాద్, పుల్లిగిల్ల శంకర్, మాగి కృష్ణ, సతీష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.


దీక్ష చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నకిరేకల్‌లో రసవత్తరంగా కబడ్డీ పోటీలు


తలపడుతున్న మంగళపల్లి–కట్టంగూరు జట్లు

నకిరేకల్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని మినీ స్టేడియంలో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కబడ్డీ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. మొత్తం 100 జట్లు తలపడుతున్నాయి. బుధవారం సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. రెండో రోజు మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని గెలుపునకు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ, బీఆర్‌ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు నవీన్‌రావు, సైదిరెడ్డి, మినీస్టేడియం అధ్యక్షుడు రాచకొండ శ్రీధర్, క్రీడల ఇన్‌చార్జ్ చింతకాయల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నాం


నల్లగొండలోని సుధా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఈఓ, తదితరులు

రామగిరి (నల్లగొండ) : సుధా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు తక్కువ ఖర్చుతో మెరుగైన సేవలు అందిస్తున్నట్లు బ్యాంకు సీఈఓ పెద్దిరెడ్డి గణేశ్ తెలిపారు. మంగళవారం నల్లగొండలోని సుధా కో ఆపరేటివ్ బ్యాంక్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బ్యాంకు యూపీఐ సేవల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కె.శంకర్‌లాల్, శ్రవణ్‌కుమార్, వేణు సంకోజు, చొల్లేటి ప్రభాకరాచారి, డీసీసీబీ డీఎం ఏ.అశోక్‌కుమార్, వెంకటనర్సయ్య, సురేష్, సురేష్ గుప్తా, డాక్టర్ పుల్లారావు, నేతి రఘుపతి, బ్యాంకు మేనేజర్ భీష్మాచారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శివస్వరూపరాణి మంగళవారం తెలిపారు. 6వ తరగతితోపాటు 7 నుంచి 10వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయిందని, ఈ నెల 10 నుంచి ఫిబ్రవరి 12 వరకు ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16న నిర్వహిస్తారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు స్థానిక ఆదర్శ పాఠశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

నాంపల్లిలో..

నాంపల్లి : తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలకు ఈ నెల 10 నుంచి 15వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్స్‌పాల్ కవిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 16వ తేదీన జిల్లా కేంద్రంలో పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సభ్యత్వం అందజేత

చిట్యాల : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని నార్కట్‌పల్లి సీఐ కె.శివరాంరెడ్డి అన్నారు. చిట్యాల శాఖ గ్రంథాలయంలో మంగళవారం సీఐ రూ.100 చెల్లించి గ్రంథాలయ చైర్మన్ దాసరి నర్సింహ చేతులమీదుగా సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం లభిస్తుందన్నారు. అదేవిధంగా చిట్యాల ఎస్‌ఐ ఎన్.ధర్మా సభ్యత్వం తీసుకున్నారు. గ్రంథాలయ అధికారి సందినేని అనిల్‌కుమార్, ఎలిమినేటి రవీందర్‌రెడ్డి, ఆవుల ఆనంద్ పాల్గొన్నారు.


సభ్యత్వం తీసుకుంటున్న సీఐ శివరాంరెడ్డి

చెస్ క్రీడాకారుడికి ప్రోత్సాహకం


అక్షయ్‌కుమార్‌ను అభినందిస్తున్న మంత్రి సబిత

రామగిరి(నల్లగొండ) : స్పెయిన్‌లో జరిగిన బెనిడ్రమ్ ఇంటర్నేషనల్ చెస్ ఫ్రిడరేటింగ్ టోర్నమెంట్‌లో నాలుగో స్థానంలో నిలిచిన తిప్పర్తి మండలం సర్వారం గ్రామానికి చెందిన రామడుగు అక్షయ్‌కుమార్‌ను మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అభినందించి లక్ష రూపాయల ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా నల్లగొండ అరోరా జూనియర్ కాలేజీ యజమాన్యం అక్షయ్‌కుమార్‌ను అభినందించింది.

నేడు కంటి వెలుగుపై అవగాహన

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానుందని పేర్కొన్నారు.

‘సుందరరామం’ ఆవిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఏపీ ప్రభుత్వ మాజీ సలహాదారుడు కె.రామచంద్రమూర్తి

రామగిరి(నల్లగొండ) : కాటేపల్లి సీతారామమూర్తి రచనలతో ముద్రించిన సుందరరామం పుస్తకాన్ని ఏపీ ప్రభుత్వ మాజీ సలహాదారుడు కొండభట్ల రామచంద్రమూర్తి మంగళవారం నల్లగొండలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచంద్రమూర్తి మాట్లాడుతూ సీతారామచంద్రమూర్తి రచనలు చాలా సులభంగా అందరికీ అందరికి అర్థమయ్యే రీతిలో ఉంటాయన్నారు. కాటేపల్లి లక్ష్మీనర్సింహమూర్తి, రామడుగు రాంబాబు సంపాదకీయం చేశారు. ముందుగా సీతారామచంద్రమూర్తి దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేఎల్‌ఎన్ మూర్తి, రాంబాబు, ప్రదీప్, బ్రహ్మాజీ, శ్రీధర్, వసుంధర, హేమలత, శిరీష పాల్గొన్నారు.